# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## పట్టుదలతో విజయం సాధించాలి

### బాలగోకులం పిల్లలతో కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** పట్టుదలతో విజయం సాధించాలని బాలగోకులం విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఉజ్వల పార్కు సమీపంలో నిర్వహిస్తున్న బాలగోకులం ఆశ్రమాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ చదువు ద్వారా ఏదైనా సాధించవచ్చని, ఉన్నత చదువులతో జీవితంలో ఎదగాలని సూచించారు. బాల గోకులంలో పెరుగుతున్న సీనియర్ విధ్యార్థులు జూనియర్లకు ఆదర్శంగా నిలవాలన్నారు. టీనేజీలో విధ్యార్థులు చెడదోవ పెట్టే అవకాశం ఉందని, అటువంటి మార్గాలని ఎప్పుడూ తిరస్కరించాలన్నారు. విధ్యార్థులకు సందేశాత్మక చిత్రాలను చూపించాలని, పత్రికలు చదవడం అలవాటు చేయాలని నిర్వాహకులను కోరారు. విద్యాశా ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు బాల గోకులం విధ్యార్థులను పంపించాలన్నారు. కార్యక్రమంలో వెంకట్ ఫౌండేషన్ చైర్మన్ గంప వెంకట్, నిర్వాహకులు ఎ.సతీష్, కె.రామ్మోహన్ రావు, కె.రాజేశ్వరి, ప్రతాప్ పాల్గొన్నారు.

## టీచర్ల నిర్లక్ష్యంతో తెరుచుకోని

# అంగన్వాడీ కేంద్రాలు

**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** అంగన్వాడీ కేంద్రాల పై అధికారుల పర్యవేక్షణ కరువైందాని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం విద్యాసంస్థలకు జనవరి 1న సెలవు ప్రకటించిన విషయం తెలిసిందే కానీ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు నిత్యం వెళ్లే అంగన్వాడి కేంద్రాలకు మాత్రం సెలవు ప్రకటించలేదు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని పలు గ్రామాలలో అంగన్వాడి టీచర్ల నిర్లక్ష్యంతో సకాలంలో అంగన్వాడి కేంద్రాలు బుధవారం తెరచుకోకపోవడం విశేషం. అంగన్వాడి కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు పోషణ అందించాలని ప్రభుత్వ లక్ష్యం అయితే, ఆ లక్ష్యానికి గండికొడుతూ చాలాచోట్ల కేంద్రాలకు తాళాలు వేసి ఉన్నాయి. బుధవారం మండలంలో ప్రజాపక్షం విలేఖరి పలు గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించగా చాలాచోట్ల కేంద్రాలు తెరుచుకోలేదు. కొన్ని సెంటర్లలో టీచర్ తప్ప ఎవరు లేరు .కానీ ఇట్టి విషయంపై సూపర్వైజర్ ని వివరణ కోరగా ప్రభుత్వం నుంచి అంగన్వాడి కేంద్రాల సెలవు పై ఆదేశాలు రాలేదన్నారు. సెలవు లాంటిది ఏమి లేదని ముందస్తుగా టీచర్లకు మెసేజ్ కూడా పంపించానని వారు అన్నారు.పై అధికారి సమాచారంను కూడా లెక్కచేయకుండా అంగన్వాడీ టీచర్లు తమ ఇష్టానుసారంగా కేంద్రాలను నడుపుతున్నారు. అందువల్ల చిన్నారులకు గర్భిణులకు సరైన సమయంలో పోషకాలు అందడంలేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .పలు గ్రామాలలో అంగన్వాడి టీచర్లు గర్భిణీలకు ,బాలింతలకు ప్రతి నెల ఇవ్వవలసిన కోడిగుడ్లు పదిహేను నుండి ఇరవై వరకు మాత్రమే ఇస్తున్నారని అభియోగాలు ఉన్నాయి . ఇతర సరకులు కూడా పూర్తిస్థాయిలో అందడం లేదు .



లబ్ధిదారులు ఇదేంటి అని అడిగితే అక్కడినుండి రాలేదు గింతే వచ్చినయ్ అని బుకాయిస్తున్నారు . అందువల్ల గర్భిణీలు ,బాలింతలు ,చిన్నారులకు సరైన పోషణ అందడం లేదు .అంగన్వాడి కేంద్రాలు నిర్లక్ష్యానికి నిలయాలుగా మారాయి . దీంతో అంగన్వాడి టీచర్లు ఆడింది ఆట ..పాడిందే పాటగా మారింది. అంగన్వాడి కేంద్రాలు తెరవకున్నా ,సరుకులు పక్కదారి పట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు చెబుతున్నారు . ఇంత జరుగుతున్నా ఐసిడిఎస్ అధికారులు సూపరవైర్లు అంగన్వాడీ కేంద్రాలను నామ మాత్రమే సందర్శించడం విశారకరమని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటారా ..?లేక వదిలేస్తారో వేచి చూడాల్సిందే.

## ఆకాశంలో అద్భుతం..
## కనువిందు చేసిన ఎర్రటి జాబిలి

ప్రజాపక్షం/ఎడపల్లి : గురువారం సాయంత్రం ఆకాశంలో అద్భుతం కనిపించింది. ఎప్పుడూ తెల్లగా కనిపించే ఆకాశం గురువారం సూర్యాస్తమయంలో మాత్రం ఎర్రటి వర్ణంలో కనిపించి కనువిందు చేసింది. అల్పపీడన ద్రోణితో కొద్దిరోజులుగా ఆకాశం మేఘావృత్తమై ఉంటుంది. అప్పుడప్పుడు సూర్యుడి దర్శనమే కరువు కాగా గురువారం భానుడు తన ప్రతాపాన్ని చూపించాడు. సూర్యాస్తమయ సమయంలో ఆకాశం ఎర్రని రంగును పులుముకొని అరుణ వర్ణంలో ప్రకాశవంతంగా కన్పించింది. వర్ణకాంతులు, ప్రకృతి అందాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



## నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన..
## అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీర్ మినీ స్టేబియంలో ఈ నెల 5,6,7 తేదీలలో నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,నిర్మల్ ఉత్సవాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.స్టేజి,స్టాల్స్,పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు.స్టాళ్లు,స్టేజి ఏర్పాటు చేయబోయే ప్రదేశాలను పరిశీలించారు.వాహనాల పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు కలుకుండా అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న



కళ్యాణి,డీఆర్డిఓ విజయలక్ష్మి ,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,మున్సిపల కమిషనర్ ఖమర్ అహ్మద్,తహసిల్దార్ రాజు,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో జిల్లాను ముందంజలో నిలుపుదాం:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నూతన సంవత్సరంలో నిర్మల్ జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకాంక్షించారు.అన్ని రంగాలో జిల్లాను ముందంజలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా అధికారులు,పలు కార్యాలయాల సిబ్బంది కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలిసి పూలమొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అధికారులు,కార్యాలయాల సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ,అధికారులు నూతన



సంవత్సరం లో కొత్త ఉత్సాహంతో ముందుకెళ్లాలని తెలిపారు.అధికారులు,సిబ్బందికి కలెక్టర నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కలెక్టర్ ను కలిసేందుకు వచ్చిన వారందరు నోట్ బుక్కులు తీసుకురాగా,కలెక్టర్ వాటిని వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు తోడ్పాటును అందించిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

## నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకాంక్షించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణశ్రీ లకు నూతన సంవత్సరం సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు అందించుటకు ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు.నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైనా ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు గ్యారెంటీ పథకాల అమలు, పల్లె పట్టణ ప్రాంతాల అభివృద్ధి చర్యలు, ఆర్.ఓ.బి బ్రిడ్జి , జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత జీవితాల్లో కూడా ఉద్యోగులు సఫలీకృతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధులు విజయవంతంగా చేస్తూనే మన వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కగా నిర్వహించుకోవాలని ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు ఉత్సాహంతో పనిచేయాలి

**ప్రజాపక్షం /రెబ్బెన :** ఈ ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు ఏరియాలోని కార్మికులు, అధికారులు నూతన ఉత్సాహంతో పనిచేసి నప్పుడే లక్ష్యసాధనకు చేరుకుంటామని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ అన్నారు. గురువారం గోలేటి టౌన్షిప్ లోని జిఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియాలో ఇప్పటివరకు 91శాతం ఉత్పత్తి సాధించినట్లు చెప్పారు. రానున్న 90 రోజుల్లో 100శాతం ఉత్పత్తి సాధించేందుకు ఉద్యోగులు ఉత్సాహంగా పనిచేయాలన్నారు. 136 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణి సంస్థను భావితరాలకు అందించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. స్వచ్ఛత లో బెల్లంపల్లి ఏరియా కు ద్వితీయ బహుమతి రావడం అభినందనీయమన్నారు. అనంతరం ఐదుగురు ఉద్యోగులకు ఉద్యోగ ఉన్నతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బయ్య మొగిలి, ఎస్ఒటు జిఎం రాజమల్లు, నరేందర్, పర్సనల్ మేనేజర్ తిరుపతి, అధికారులు మదీనా భాష, శ్రీనివాస్ ప్రశాంత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌టిఒ సభ్యత్వ నమోదు

**ప్రజాపక్షం/ మంచిర్యాల టౌన్ :** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లాలోని గుడిపేట 13వ పోలీస్ బెటాలియన్, హాజీపూర్ తహసిల్దార్ కార్యాలయం, అగ్రికల్చర్ కార్యాలయం లోని సుమారు 40 నాన్ గజెట్టెడ్ ఉద్యోగులకు టిఎన్‌జిఒ సభ్యత్వం అందించడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిఎన్‌జిఒ జిల్లా కార్యదర్శి రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు బాపురావు, తహసిల్దార్ శ్రీనివాసరావు దేశ్ పాండే, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, ఉపాధ్యక్షులు సందీప్, కార్యవర్గ సభ్యులు శర్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## టియుడబ్ల్యుజె సభ్యత్వ నమోదు



ప్రజాపక్షం/ముధోల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం టియుడబ్ల్యూజే(ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొండూరి రవీంధర్,వెంకగారి భూమయ్య హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత,హక్కుల కోసం పోరాడే యూనియన్ టియుడబ్యూజే (ఐజేయు) అని అన్నారు. యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న పాత్రికేయులకు సభ్యత్వ పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్,సభ్యులు షఫీ ఉల్లా ఖాన్,దుర్గాప్రసాద్,సభ్యులు రాహుల్,చంద్రమణి,గంగారెడ్డి,సునీల్,అబ్బుబాయ్,ఉమేష్,నాగేష్,రమేష్,విజయ్ తదితరులు ఉన్నారు.

# గిరిజన శాఖ ఉద్యోగుల జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన శాఖలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కెబిసి నారాయణ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పిఎంహెచ్ బాలికల పాఠశాలలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ ఎన్నికలను రాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్, ప్రధాన కార్యదర్శి వాలు సింహ, కోశాధికారి మడావి జైతూ, ఎన్నికల అధికారి ఎసిఎంఒ ఉద్ధవ్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన జిల్లా కార్యవర్గము ఐదేళ్లపాటు పదవిలో కొనసాగుతారని తెలిపారు. గిరిజన శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు ఉన్నత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని తెలిపారు. గిరిజన శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడుగా రామచందర్, జిల్లా ఉపాధ్యక్షులుగా కోటయ్య, రవి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోచం, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఓంకర్, కైలాష్, జిల్లా ఆఫీస్ కార్యదర్శులుగా మహేష్, వసంత్, జిల్లా ప్రచార కార్యదర్శులుగా ఉపేందర్, చిరంజీవి, కోశాధికారిగా చంద్రమోహన్, కార్యనిర్వహక కార్యదర్శులుగా రేణుక బాయి, శంకర్ ఎంపికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా జిల్లా ఈసీ సభ్యులు వనిత, సంగీత, శివ ప్రసాద్, రమేష్,తెలంగా రావు, చంద్రయ్య, చంద్రకాంత్, బాపు, చంద్రకాంత్, మౌనిక, రమణ, సీతారం, వినోద్, వెంకటేష్, సురేందర్, నాందేవ్, లలిత, రాధాభాయి లు ఎంపికయ్యారని వెల్లడించారు.

# అభివృద్ధిలో పోటీ పడండి.. అసత్య ప్రచారాలు ఆపండి

### జైపూర్ మండల కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/ జైపూర్ : ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిలో పోటీ పడాలని, అసత్య ప్రచారాల్లో కాదని జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫయాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది ప్రతిపక్ష పార్టీల నాయకులు సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీపై, చెన్నూర్ శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాక కుటుంబం అంటేనే అభివృద్ధికి మారుపేరని, చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో చెన్నూరు గణనీయంగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. కొంతమంది బిఆర్ఎస్ ఇతర పార్టీల నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని అభివృద్ధిలో పోటీ పడాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ మిషన్ లో మరుగుదొడ్డి నిర్మాణానికి భూమిపూజ..

ప్రజాపక్షం/ముధోల్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా గురువారం ముధోల్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మరుగుదొడ్డి నిర్మాణానికి,ఏపీఓ శిరీష భూమిపూజ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,స్వచ్ఛభారత్ మిషన్ లో రెండు లక్షల పది వేలు,గ్రామ పంచాయతీ ద్వారా 90 వేలు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏపీఓ శిరీషా మాట్లాడుతూ ముధోల్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యం కోసం మరుగుదొడ్ల ను నిర్మిస్తున్నామని అన్నారు.స్వచ్ఛ భారత్ మిషన్ లో గ్రామీణ పారిశుద్ధ్య పరిధిని విస్తరించడం,బహిరంగ మల విసర్జనను నిర్మూలించడం దీని లక్ష్యమని అన్నారు.గ్రామీణ రంగంలో స్వచ్ఛ భారత్ మిషన్ యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం గ్రామాల్లో స్థిరమైన పారిశుద్ధ్య పద్ధతులను ప్రోత్సహించడమని స్థిరమైన పారిశుధ్యం కోసం సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని ప్రోత్సహించమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణ పటేల్,ముధోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్,ఎస్సై కె.సంజీవ్ కుమార్,నరేష్,యోగేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ..





**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** శాంతినికేతన్ దివ్యాంగుల పునరావస కేంద్రం,వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి శాంతినికేతన్ దివ్యాంగుల పురావసకేంద్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రవాస భారతీయుడు డాక్టర్ పన్నెల జనార్ధన్ అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి వయోవృద్ధులు,బాలసదనం బాలలు శాంతినికేతన్ దివ్యాంగులు,కొండాపూర పారిశుద్ధ కార్మికులు శీతాకాలంలో చలి తీవ్రత నుండి కాపాడుకోవడానికి ఈ సేవా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.ముఖ్యఅతిథి జానకి షర్మిల మాట్లాడుతూ శాంతినికేతన్ దివ్యాంగుల కేంద్రంలో మానసిక దివ్యాంగులకు విద్యాబుద్ధులు నేర్పుతూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చేనివారపు చిన్నయ్య,శాంతినికేతన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు,ప్రిన్సిపల్ సాయి ప్రసాద్,బండారి రమేష్,శిక్షకులు రేఖ ఉమ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో ఆలయ అభివృద్ధి..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలోని సాయి బాబా ఆలయ కమిటీ అభివృద్ధి అందరి సహకారంతో అవుతుంది అని ఆలయ కమిటీ అధ్యక్షుడు అంకం రాజేందర్ అన్నారు.గురువారం నిర్వహించిన ఆలయ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో జరిగే సాయిబాబా ఆలయ 28వ వార్షికోత్సవం ఉంటుంది అని ఈ వార్షికోత్సవంలో భాగంగా వారం రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని,ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని,అలాగే ఆలయ అభివృద్ధి కి అందరు సహకరించాలని కోరారు.ఆలయం ఎదురుగా ఉన్న రెండు ఎకరాల స్థలంని దాత నుండి తీసుకొని అభివృద్ధి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, నాయకులు కే.సురేష్,లక్ష్మణ్‌రావ్, కరిపే శ్రీనివాస్,సత్తన్న,గంగారావు,అశోక్ రావ్,గంగాధర్,బక్కశెట్టి లక్ష్మణ్,నిమ్మల రమేష్,అనిల్ రావ్,రాజగంగన్న తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబల్ రాములుకు ఉత్తమ సేవా పతకం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాలకు ప్రకటించింది.జగిత్యాల జిల్లాలో 8 మంది పోలీసులకు ఉత్తమ సేవా పథకాలకు ఎంపికయ్యారు.పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో పని చేస్తున్న రాష్ట్ర పోలీసులకు (లా అండ్ ఆర్డర్, ఇంటలిజెన్స్, ఎస్బి, ఎస్ ఐ బి, ఐటీ సెల్, సీఐడి) అధికారులు, సిబ్బందిని హోం శాఖ ఎంపిక చేయాగ జగిత్యాల డీఎస్పీకార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాములు (హెచ్.సి 136 )కు ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పతకం తోపాటు రూ. 30 వేల నగదు రివార్డుకు ఎంపికయ్యారు. విధినిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ రాములు విధినిర్వహణలో అంఖితభావం తో పనిచేస్తుందడం వృత్తిలో నిబద్ధత,ఉత్తమ ప్రతిభ కనబర్చడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం రాములును ఈ పతకానికి ఎంపిక చేశారు.రాములు ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం పట్ల జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డీఎస్పీ రఘు చందర్,జగిత్యాల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సీ ఐ లు వేణుగోపాల్, కృష్ణా రెడ్డి, నీలం రవి, రాంనర్సింహరెడ్డిలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది,జగిత్యాల ప్రెస్ క్లాబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, శుభాకాంక్షలు తెలియజేసారు.

## పదవీ విరమణ పొందుతున్న హోంగార్డ్ కు ఆత్మీయవీడ్కోలు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న డి.అంతయ్య ను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవలను మరువమని, మీకు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు , ఆర్.ఐ లు రామక్రిష్ణ, కిరణ్ కుమార్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## విప్ అడ్లూరికి 'తపస్' వినతిపత్రం

**ప్రజాపక్షం / ధర్మపురి :** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గురువారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ప్రతినిధులు వినతి పత్రం అందించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విప్ అడ్లూరిని తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాశెట్టి రమేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్ కుమార్‌లు కలుసుకుని వినతి పత్రం సమర్పించారు. అనంతరం రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయబద్ధమైన కోరికలను నెరవేర్చి వారికి రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులతో సమానంగా వేతనం అందించాలని అన్నారు. అలాగే వారి ఉద్యోగ క్రమబద్ధీకరణ చేసే విధంగా విప్ అడ్లూరి లక్ష్మణ కుమార్ చొరవ చూపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు చెప్పారు. కాశెట్టి రమేష్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె కారణంగా ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్మాయులపై అదనపు భారం పడుతుందని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు తమ సంఘం మండల శాఖ పక్షాన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు విప్ అడ్లూరికి తెలిపినట్లు చెప్పారు.

## నూతన సెక్రెటరీకి లోకేశ్వరం గ్రామస్తుల స్వాగత సన్మానం..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం గ్రామ పంచాయతీ నూతన సెక్రెటరీగా కోల్కొండ రాజేశ్వర్ ని గ్రామ యువకులు ఘనంగా స్వాగతము చెప్పి శాలువా తో సన్మానం నిర్వహించడం జరిగింది.లోకేశ్వరం గ్రామాభివృద్ధికి కృషి చేయాలని గ్రామ యువకులు పంచాయతీ సెక్రెటరీ కి విన్నవించారు.ఈ సన్మాన కార్యక్రమంలో నరసింహస్వామి,పెద్దోల సాయిలు,రాజు పత్తిరెడ్డి సుదీర్,శపురం గంగాధర్,కొండపూర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ లో సత్తా చాటిన తానూర్ విద్యార్థులు..

**ప్రజాపక్షం/తానూర్ :** హనుమకొండలో జరుగుతున్న సీఎం కప్ ఛాంపియన్షిప్ రెజ్లింగ్ పోటీలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తానూర్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు జీ.గంగ ప్రసాద్(పదో తరగతి) 55 కేజీల విభాగంలో,సిహెచ్ బాలాజీ(తొమ్మిదవ తరగతి)45 కేజీల విభాగంలో రాష్ట్రస్థాయిలో రజిత పథకాన్ని సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాలోడ్ సాయిబాబు,తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయుల బృందం, గ్రామస్తులు అభినందించారు.

## యువ రైతు ఆత్మహత్య..

**ప్రజాపక్షం/మామడ :** యువ రైతు ధన్నూరి వెల్మ రమేష్ రెడ్డి(35) గురువారం సాయంత్రం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికంగా కౌలు వ్యవసాయం చస్తున్నాడు,వ్యవసాయలో నష్టం రావడంతో అ ప్పులు ఎక్కువై యాపచేట్టుకు ఉరి పెట్టుకున్నాడు,గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండేవాడు,గ్రామంల మొత్తం సోఖసంద్రంలో మునిగి పొయింది.వీళ్ళ తండ్రి కూడా 13 సంవత్సరాల క్రితం ఉరి పెట్టుకొని చనిపోయాడు అప్పుడు కాంగ్రెస్ ఎ ఏ.ఐ.సిసి ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ వచ్చి పరామర్శించి ఆర్థిక సహాయం కూడా చేయడం జరిగింది.విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ఘటనా స్థలనికి చేరుకుని విచారణ కొనసాగించారు.మృతుడికి భార్య,తల్లి ఉంది.ఎస్సై కేసు నమోదు చేసుకున్నారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాని నిర్మల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## టియూడబ్ల్యూజే(ఐజేయు) కొనసాగుతున్న సభ్యత్వ నమోదు..



**ప్రజాపక్షం/బాసర :** టీయూడబ్ల్యూజే(ఐజేయు) నిర్మల్జిల్లా సభ్యత్వ నమోదు చురుగ్గా కొనసాగుతుంది.గురువారం రోజున బాసర మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్,ప్రధాన కార్యదర్శి భూమయ్య,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆయా పత్రికలలో,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే జర్నలిస్టులు సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు.వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టియుడబ్ల్యూజే(ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పవన్ కుమార్,మాధవ్,గౌతమ్,సంజీవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం జిల్లాలోని పలు కేజీబీవి లను సందర్శించిన జిల్లా విద్యాధికారి..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలోని ఖానాపూర్,పెంబి మండలాల్లో గల కేజీబీవీలను జిల్లా విద్యాశాఖ అధికారి రా మారావు తనిఖీ చేసి పరిశీలించారు.మొదటగా ఖానాపూర్ మండలం లోని కేజీబీవీ మస్కాపూర్ లో పదవు తరగతి విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,తరగతుల గూర్చి చర్చించారు.విద్యార్థులు కూడా తెర సౌకర్యం ద్వారా పాఠాలు వింటూ చక్కగా అవగాహన చేసుకుంటున్నారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ బోధన సౌకర్యము,చక్కటి భోజనం,విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని,అధికారులు సహకారం అందించాలని,మండల విద్యాధికారి ప్రేమ్ సాగర్ కి సూచించారు.బోధనేతర సిబ్బంది.విద్యార్థులు కూడా ఆందోళన చెందకుండా,బోధన కోసం ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు,సిబ్బందికి సహకారం అందించాలని కోరారు.పెంబి మండలం లోని కేజీబీవీ మందపెల్లి లో కూడా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులు చక్కగా సహకరించి వేళకు భోజనం చేసి చక్కగా చదువుకోవాలని,ఎటువంటి ఇబ్బందులు సృష్టించరాదని,కొద్ది రోజుల్లో పరిస్థితి మెరుగుపడుతుందని వారికి సూచించారు.అలాగే విద్యార్థుల క్షేమాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ,పాఠశాల అవసరాలను తీరుస్తూ విద్యార్థులకు పగలు,రాత్రి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని,రాత్రిపూట మహిళా పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని మండల విద్యాధికారి రాంచందర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండల విద్యాధికారులు,ప్రత్యామ్నాయ ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ క్లైమ్‌లను వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** మెటర్నిటీ, మ్యారేజ్ గిఫ్ట్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న క్లైమ్ లను వెంటనే లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో రాజు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తూ సంక్షేమ బోర్డు నుండి లేబర్ కార్డు పొందిన కార్మికుల కూతురుకు సంబంధించిన మేటర్నిటీ, మ్యారేజ్ గిఫ్ట్ 30 వేల రూపాయలు వస్తాయన్నారు. మండలంలోని చాలామంది కార్మికుల క్లెయిమ్స్ పెండింగ్ లో ఉన్నాయని,సంక్షేమ బోర్డు నుండి సంక్షేమ పథకాలు సమయానికి అందక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న క్లైంలను అధికారులు వెంటనే సరిచేసి కార్మికులకు తగు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొలాని కుమారస్వామి, గ్రామ అధ్యక్షులు జక్కుల రాజయ్య,రమేష్,సిద్ధ శ్రీనివాస్,ఏనుగురి తిరుపతి, రామిండ్ల శ్రీశైలం తోపాటు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## దళిత ఉపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** తుక్కుగూడ లో దళిత ఉపాధ్యాయుడు పై జరిగిన దాడి హేయమైన చర్య అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నారు. ఈ సంఘటనపై బుధవారం రాత్రి స్థానిక జిల్లా కేంద్రంలో రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతు కులం,మతం, భక్తి ముసుగులో మతోన్మాద శక్తులు మూక దాడులకు పాల్పడుతున్నారని, ఇలాంటి దాడులను సామాజిక ప్రజా సంఘాలు, ప్రజాతంత్ర వాదులు ఖండించడంతోపాటు ప్రతిగటించాలని, కులవివక్ష వ్యతిరక పోరాట సంఘం కల్లెపల్లి అశోక్ కోరారు. అనంతరం రౌండ్ టేండ్ సమావేశానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ విద్యబుద్దులు నేర్పే గురువులను పూజింపాల్సింది పోయి తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు దళితుడు రాములు పైన దాడి చేసి అవమానపరిచి అందరి కాళ్లు మొక్కించుకోవడం హేయమైన చర్యలు అన్నారు. దాడి చేసిన వారందరిపైన sc st అట్రాసిటీ కేసులు నమోదు చేయాలిన్నారు.రాష్ట్రంలో దళితులపైన రోజురోజుకి దాడులు దౌర్జన్యం పెరిగి పోతున్నాయని అన్నారు. స్వయంగా కేంద్ర హోం మంత్రి అమితాషా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచిన తర్వాత మతోన్మాద దాడులు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బిఎస్ఎస్, రాష్ట్ర అధ్యక్షుడు జనగామ నరేశ్ అడ్వాకేట్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, కెవిపిఎస్ అధ్యక్షుడు మొదుంపల్లి శ్రావణ్, మహిళ అధ్యక్షురాలు అరికిల్ల రామలక్ష్మి, సిఐటియు నాయకులు సిపెల్లి రవీందర్ ,ఎమ్ ఎ ఎస్ ఎస్, అధ్యక్షుడు బొంకురి కైలాసం, సతూరి అనిల్, వేల్పుల సురేందర్, బొంకురి ప్రవీణ్, మేరకు సతీష్, నంబయ్య,లక్ష్మ ణ్ సుద్దాల నరసయ్య, శారద,దుర్గయ్య, సూరజ్ ,ప్రశాంత్,జయలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు ఆంక్షలు అవసరమా...

**ప్రజాపక్షం / నందిపేట్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ఇబ్బంది పెడుతుందని రైతు భరోసాకు ఆంక్షలు అవసరమా అంటూ నందిపేట్ రైతు నాయకులు అడుగుతున్నారు. ప్రభుత్వం రైతుల విషయంలో నిర్లక్ష్య దోరణి అవలంబిస్తుందని రుణమాఫీ సక్రమంగా జరగలేదని, చాలా మంది రైతులు ఎదురుచూస్తున్నారని వారు అంటున్నారు. అలాగే రైతు భరోసా ఖరీఫ్‌లో ఇవ్వలేదని, ఈ రబీలో ఇస్తామని చెప్పిన వాటికి ఆంక్షలు పెట్టి అప్పుడు ఇస్తాం ఇప్పుడు ఇస్తామంటు కాలయాపన చేయడం బాధాకరమని ప్రజా సంఘాల, రైతు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఖరీఫ్‌లో ఒక్క పంటకు సరిపోయే నీటిని అందించే బోరుబావులు ఎన్నో ఉన్నాయి. అలాంటి వారు రబీ పంట వేస్తే చేతికి రాదని ఎండిపోతుందని నాటడం లేదు.

వారికి ఈ పథకాలు వర్తించవా అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఆంక్షలు లేకుండా ఖరీఫ్‌లో పంట వేసిన వారందరికి రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఈస్‌గాం శివాలయం హుండీ ఆదాయం 3.22 లక్షలు



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయం ఆలయ హుండీ గురువారం లెక్కించినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా తెలిపారు. ఆదిలాబాద్ డివిజన్ దేవాదాయ శాఖ పరిశీలకులు రంగు రవికిషన్ పర్యవేక్షణలో 2024 మార్చి 3వ తేదీ నుండి 2025 జనవరి 01వ తేదీ వరకు భక్తులు హుండీల్లో సమర్పించుకున్న కానుకలను లెక్కించగా రూ. 3,22,594 నగదు, మిశ్రమ వెండి 220 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఇందారపు సంతోష్ శర్మ, దేవాలయ సిబ్బంది, దేవాలయ ఉత్సవ కమిటి చైర్మన్ మైలారపు మురళీధర్, సభ్యులు రాంటెంకి సత్తయ్య, శృంగరపు ప్రసాద్, కాగజ్‌నగర్ వాసవి సేవా కళా సభ్యులు, భక్తులు, ఈస్‌గాం ప్రజలు పాల్గొన్నారు. లెక్కింపు సందర్భంగా ఈస్‌గాం ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కొండూరు అడవిలో అధునాతన కెమెరాల ఏర్పాటు

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండంలోని కొండూరు అడవిలో పులి సంచరిస్తుందని ప్రజలు భయపడుతున్నందున దాని కదలికలు తెలుసుకొనేందుకు అటవీశాఖ అధికారులు అధునాతన కెమెరాలను గురువారం అమర్చారు. గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో పులి సంచరిస్తుందని ఇటీవలే మేకల మందపై దాడి చేసిందని కొండూరు గొల్ల కుర్మెలు ఫిర్యాదు చేశారని అందుకే పులి కదలికలు తెలుసుకోవడానికి కెమెరాలు బిగించామని అధికారి సు ధాకర్ తెలిపారు. అందుకే అడవిలోకి వెళ్లవద్దని చుట్టుపక్కల గ్రామస్తులకు ఆయన సూచించారు. జంతువులు సహజ వాతావరణంలో సంచరించడానికి అందరు సహకరించాలని కోరారు. గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. కెమెరాలో నమోదు అయిన కదలికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## రేపు రైతులతో షుగర్ కేన్ కమీషనర్ అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** చెరుకు సాగు చేస్తున్న అలాగే చెరుకు సాగుకు ఆసక్తి ఉన్న రైతులతో రేపు షుగర్ కేన్ కమీషనర్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్‌తో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఎడపల్లి మండలంలోని సరయు ఫంక్షన్ హాల్ లో ఒంటి గంటకు రైతులతో నిర్వహించే చర్చలో మూతపడ్డ చక్కెర కర్మాగారం స్థానంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే చక్కెర కర్మాగారం, అలాగే చెరకు సాగును పొత్సహించడం వంటి విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి బోధన్ డివిజన్‌లోని రైతులందరూ హాజరు కావాలని కోరారు.

## సిఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల పరిధిలోని ఓడేడ్, అడవి శ్రీరాంపూర్, ముత్తారం, మైదంబండ, గ్రామాలతోపాటు పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం మంథని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రభుత్వ వ్యక్తిగత పి ఏ చంద్రశేఖర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో 64 చెక్కులను పంపిణీ చేశారు.

## 4న లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఈ నెల 4న శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ 216 జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 4న శనివారం రోజున ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు, ఇట్టి కార్యక్రమంలో దివ్యాంగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం రావాలని నాఫ్కాబ్ చైర్మెన్ కొండూరి రవీందర్‌రావుకు ఆహ్వానం పలుకుతూ కరపత్రాన్ని అందించారు.గురువారం ఆయన నివాసానికి వెళ్ళి బీఆర్ఎస్ నాయకులు వెళ్ళి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమానికి మండల పార్టీ అద్యక్షులు రాజిరెడ్డి,అడవిపదిర మాజి సర్పంచ్ భాస్కర్,నర్సయ్య కలిసి రమ్మని ఆహ్వానాన్ని అందించారు.

## చిన్నతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి అనుగుణంగా కష్టపడి చదవాలని మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మొగిలిపేట ప్రభుత్వ ప్రయిమరీ పాఠశాలలో విద్యార్థులు రుపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. విద్యార్థులే స్వయంగా క్యాలెండర్‌ను రుపొందించేలా ముందుకు రావడం అభినందనీయమని ఎంఈవో అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్, విడిసి చైర్మన్ మహబూబ్, ఆలయ కమిటీ చైర్మన్ నరేష్, ఉపాధ్యాయులు రాజేందర్, కృష్ణవేని, సుమిత్ర దేవి, స్రవంతి తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్సైకి కాంగ్రెస్ నాయకుల సన్మానం



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మల్లాపూర్ నూతన ఎస్సైగా ఇటీవలే బాద్యతలు స్వీకరించిన కోసన రాజును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు దామెర రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల రాజు, మైనార్టీ నాయకులు ఎండి. జాఫర్ తదితరులు ఉన్నారు.

# మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి





**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** మహిళా సంఘాల సంస్థగత నిర్మణానికి సెర్ప్ సిబ్బంది కృషి చేయాలని తద్వారా సంఘాలలో పారదర్శకత పెరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు.గురువారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సమాఖ్య సమావేశ మందిరములో మండల, గ్రామ మహిళ సమాఖ్యల సర్వ సభ్య సమావేశాల నిర్వహణ, బైలాలో మార్పులు, చేర్పులు, నాయకత్వ లక్షణాలు, మార్పిడి తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.సహకార సంఘాల మాక్స్ ఆక్ట్ చట్టం 1995 ప్రకారం జిల్లా, మండల, గ్రామ సమాఖ్యలు తమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మాక్స్ ఆక్ట్ ప్రకారం ప్రస్తుతం కార్యక్రమాలు నిర్వహించేలా కొన్ని బైలాలో మార్పులు, చేర్పులు చేయడం జరిగిందని, ఇందుకోసం రాష్ట్ర స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించినామని అట్టి శిక్షణ పొందిన సిబ్బంది రోజు జిల్లా స్థాయిలో ఇవ్వడం జరుగుతుందని, సెర్ప్ సిబ్బంది ఇట్టి శిక్షణ పొందిన తర్వాత మండల, గ్రామ సంఘాలలో ఆడిట్ అయిన తర్వాత అట్టి ఆడిట్ నివేదికలతో మరియు బైలా ప్రకారం, గ్రామ సంఘాల్లో, మండల సమాఖ్యలల్లో సర్వ సభ్య సమావేశాలు నిర్వహించేలా చూడాలని, జిల్లా నుండి లేదా మండలాల ప్రత్యేక పరిశీలకుల ఆధ్వర్యంలో కొత్త బైలా ప్రకారం స్వశక్తి సభ్యుల ఈ. సి సభ్యులు, ఆఫీస్ బేరర్ల ఎంపిక, కాలపరిమితి, నియమాలు, నిబంధనలు తదితర అంశాలను అమలు పరిచేలా చూడడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సెర్ప్ ఆదనపు ప్రాజెక్టు డైరెక్టర్ చరణ్ దాస్, శిక్షకులు డిపియం మానిక్ రెడ్డి, ఇతర డిపియంలు విజయభారతి, మల్లేశం, వెంకటేష్, వనజ లతో పాటు అన్ని మండలాల ఎపియంలు, డి.యం.జిలు, సి.సీ.లు, యం.సి.సిలు జిల్లా సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# షీటీమ్ గురించి విద్యార్థినులకు అవగాహన



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు కళాబృందం సభ్యులు షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు షీ టీంను ఎలాంటి సందర్బంలో ఉపయోగించుకోవాలో తెలియజేస్తూ మీరు నివసించే ప్రాంతంలో, చదువుకునే ప్రాంతంలో, ఉద్యోగం చేసే చోట్ల పోకిరీల నుండి వేదింపులు ఎదురైతే వెంటనే షీటీంకు సమాచారం అందించాలని, వారు తక్షణమే మీరు ఉన్న చోటకు చేరుకుని మీకు రక్షణ కల్పిస్తారని వారు విద్యార్థినీలకు తమ కళాప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలో రాష్ట్రస్థాయిలో కరీంనగర్ జిల్లా సత్తా



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలలో డిసెంబర్ 27 నుంచి 2025 జనవరి 2 వరకు జరిగిన వివిధ క్రీడల్లో కరీంనగర్ జిల్లాకు చెందిన క్రీడాకారులు 31 పతకాలు కైవసం చేసుకుని సత్తా చాటారు. ఈ మేరకు జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని నిర్వహించిన జూడో విభాగంలో 4, ఎల్బీ స్టేడియంలో జరిగిన యోగా పోటీలలో 4, గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన స్విమ్మింగ్ విభాగంలో 3, మహేశ్వర్ రోడ్‌లో నిర్వహించిన సైక్లింగ్ విభాగంలో 2, కెవిబిఆర్ ఇండోర్ నిర్వహించిన ఉష్ విభాగంలో 2, వరంగల్‌లో నిర్వహించిన జిమ్మాస్టిక్ విభాగంలో 1, ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ విభాగంలో 1, హన్మకొండలో నిర్వహించిన హ్యాండ్ బాల్ విభాగంలో 1, హన్మకొండలో నిర్వహించిన అథ్లెటిక్స్ విభాగంలో 7, ఎల్బీనగర్ స్టేడియంలో నిర్వహించిన చెస్ విభాగంలో 1, హన్మకొండలో జరిగిన రెజ్లింగ్ విభాగంలో 4 మొత్తం 31 పతకాలు జిల్లా క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. మొత్తం కైవసం చేసుకున్న పతకాలు గోల్డ్ 11, సిల్వర్ 12 బ్రాంచి 8 క్రీడాకారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషినల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అడిషినల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్దారెడ్డి, ఈసి మెంబర్ మహేందర్, మహేందర్, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, పెటా అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, ఎండి యూనిస్ పాషా, సొల్లు సారయ్య, అంతటి శంకరయ్య, ఎస్.సారయ్య, వివిధ క్రీడా సంఘాల బాద్యులు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, మేనేజర్లు, మండల కన్వీనర్లు తదితరులు అభినందించారు.

# శ్రీ చైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ పట్టణంలో ఉన్న విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 3లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్‌లో ఆటస్థలం, ఫైర్ అండ్ సేఫ్టీ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి సాగర్ ఆరోపించారు. చింతకుంటలో ఉన్న స్కూలు సైతం ఎలాంటి అనుమతులు లేకుండా తరగతులు కొనసాగిస్తున్నారని, అకాడమీ ఇయర్ పర్మిషన్ లేనందున చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కరీంనగర్ ఎంఈవో గొట్టె ప్రమోద, కొత్తపల్లి ఎంఈవో అబ్దుల్ అజీమ్ లకు వారు ఫిర్యాదు చేశారు. ఈ సంధర్బంగా సాగర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్దంగా ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా నడుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలలు నడుపుతున్నారని, పాఠశాల ఆవరణలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్, సరిపడా బాత్రూంలు, మంచినీటి సౌకర్యం లేదన్నారు. ప్రయోగశాలలు, పార్కింగ్ స్థలం లేకుండా ఉన్నటువంటి పాఠశాలలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కెవిపిఎస్ నాయకులు మొగిలి సతీష్, వేముల సుదర్శన్ రెడ్డి ఉన్నారు.

## ఇరువురి మృతికి కారణమైన నిందితుడి అరెస్టు

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణ శివారు జాతీయ రహదారిపై ఈ నెల 1న తెల్లవారుజామున కారు బైక్ ఢీకొన్న ఘటనలో దంపతులివురు మృతి చెందగా ప్రమాదానికి కారణమైన నిందితుడు అన్నమాన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల జిల్లా ధర్మపురి ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు. ఎస్సై వివరాల మేరకు నూతన సంవత్సరం తొలిరోజు సందర్భంగా రామయ్యపల్లె గ్రామానికి చెందిన కూస చంద్రయ్య(60) ఆయన భార్య భాగ్యమ్మ(55)తో కలిసి 31న రాత్రి ధర్మపురిలోని చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం బుధవారం తెల్లవారుజామున ఇంటికి తిరిగి వెళ్తున్న క్రమంలో ఎదురుగా వేగంగా వచ్చి కారు వీరి టివిఎస్ మోపెడ్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిలో చంద్రయ్య అక్కడిక్కడే మృతి చెందగా ఆయన భార్య భాగ్యమ్మ జగిత్యాలలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. కాగా కారును అతి వేగంగా అజాగ్రత్తగా నడిపి ఇరువురి మరణానికి కారణమైన మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన నూలుకొండ అన్నమాన్‌ను గురువారం అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా నిందితుడికి 14రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## వృత్తిలో అంకితభావంతో పనిచేయాలి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** వృత్తిలో అంకితభావం, క్రమశిక్షణతో పనిచేస్తే వారికీ ఆ శాఖలో తగిన గుర్తింపు లభిస్తుందని ఇంటలిజెన్స్ జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ బాణాల.రాజేందర్ అన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్ ను గురువారం జిల్లా ఇంటలిజెన్స్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈసందర్బంగా ఇంటలిజెన్స్ జోనల్ సీఐ బి.రాజేందర్ మాట్లాడుతూ విధినిర్వహణ, సమాచారాన్ని సేకరించడంలో హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ చురుకుగా వ్యవహారిస్తూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూన్న గంగాధర్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటలిజెన్స్ ఎస్సై వెంకటయ్య తోపాటు జిల్లాలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న పాల వ్యాను



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం కేశవపట్నంలో గురువారం లారీని పాల వ్యాను ఢీకొన్న సంఘటనలో ముందు భాగం నుజ్జు నుజ్జయ్యింది. హుజురాబాద్‌కు చెందిన నాగార్జున పాల డెయిరీ పాల ప్యాకెట్లు నింపుకుని వ్యానులో పెద్దపల్లి వెళ్తుండగా కేశవపట్నంలో రోడ్డుపై నిలిపి ఉన్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో పాల వ్యాను ముందు బాగం నుజ్జు నుజ్జు కాగా డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు గాయపడిన పాల వ్యాను డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న కేశవపట్నం పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని వివరాలు సేకరించారు.

## ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/వీణవంక:** ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు నిర్వహించే ఉచిత నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకుకోవాలని అలయ ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ సూచించారు. డ్రైవాల్, పాల్స్ సీలింగ్ టెక్నీషియన్, వెల్డింగ్, ప్రాబికేషన్ టెక్నీషియన్, ఆటో మొబైల్స్, టూ వీలర్, పీల్డ టెక్నీషియన్, ఎయిర్ కండిషన్ అసిస్టెంట్, ఎలక్ట్రీషియన్, ఎక్స్కవేటర్ ఆపరేటర్, ఆఫీసర్ పరేషన్ ఎగ్జిక్యూటివ్ వంటి కోర్సుల్లో శిక్షణ పొందవచ్చాన్నారు. వయస్సు 18 నుంచి 35 ఏళ్ల మద్య ఉండాలన్నారు. రెండు నెలల శిక్షణ, నెల ఆన్‌లైన్ జాబ్, పరిశ్రమ భాగస్వామ్యంతో శిక్షణ, కోర్సు సర్టిఫికెట్ అందిస్తామని అన్నారు. విద్యార్హతలు 8వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకున్న వారు అర్హులని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 5 జనవరి 2025 వరకు వాట్సాప్ నంబర్లు 9949446802, 9885981959, 91774131075 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## స్మశాన వాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాపక్షం/జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో ఉన్న పరమేశ్వర రుద్ర భూమి స్మశాన వాటిక అభివృద్ధి కోసం మున్సిపల్ నుంచి రూ.50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు తెలిపారు. గురువారం స్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక 14 వ వార్డు కౌన్సిలర్ భోగం సుగుణ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అభివృధి పనులను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, గాజుల భాస్కర్, దిడ్డి రాము, మున్సిపల్ ఏఈ నరేష్, బిఆర్ఎస్ నాయకులు బచ్చు శివశంకర్, భోగం వెంకటేష్, పట్టణ ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్: రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు జిల్లాలోని అర్హత గల మైనారిటీ అభ్యర్థుల నుండి ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమాదేవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు అర్హులని, ఆసక్తిగలవారు ఈనెల 10వ తేదీలోపు జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపిక చేసిన వారికి నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సెల్‌ఫోన్ పోతే ఫిర్యాదు చేయండి

ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ : సెల్‌ఫోన్ పోతే ఎలాంటి ఆందోళన చెందవద్దని వెంటనే ఫిర్యాదు చేయాలని ఈస్‌గాం ఎస్ఐ మహేందర్ అన్నారు. ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు సెల్‌ఫోన్‌లను సిఇఐఆర్ టెక్నాలజీ ద్వారా రికవరి చేసి గురువారం బాధితులకు అప్పగించారు. రామ్ రాయ్, సాయి, దాడి రవిలకు చెందిన సెల్‌ఫోన్‌లు పోవడంతో ఈస్‌గాం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ మొబైల్ పోయినా, దొంగిలించబడిన త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ నయీం, హెడ్ కానిస్టేబుల్ శంకర్‌ను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు. ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీని మాజీ ఎంఎల్ఏ ఆత్రం సక్కు తో కలిసి జర్నలిస్టులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎంతో కాలంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ హయాంలో భవనం నిర్మాణం చేపడతామని తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో చేపట్టే నాలుగు పనుల కోసం రూ. 57 లక్షలను ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఆసిఫాబాద్ పట్టణంలో జర్నలిస్టుల భవన నిర్మాణానికి రూ. 25 లక్షల రూపాయలు, గుండాల గ్రామంలో అభివృద్ధి పనుల కోసం రూ. 8 లక్షలు, రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో కమ్యూనిటీ షెడ్డ నిర్మాణం కోసం రూ. 10 లక్షలు, ఆలయ ముఖ ద్వారం నిర్మాణం కోసం రూ. 14 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వీలైనంత త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాలేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాధవేని మల్లేష్, నాయకులు చరణ్, అబ్బుల్లా, అసద్, విశాల్, సలాం, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇంటి స్థలాలకు ప్రతిపాదించిన స్థలానికి రక్షణ కల్పించండి



ప్రజాపక్షం/చెన్నూరు : పదకొండేళ్ల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని బుధవారం రోజున పట్టణానికి చెందిన పలువురు నేతలు ఆక్రమించే ప్రయత్నం చేయగా వారిని అడ్డుకొని, అట్టి స్థలానికి రక్షణ కల్పించాలని చెన్నూరు ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం రోజున చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం చెన్నూరు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కసుకుంట్ల వెంకట్రాజ్ మాట్లాడుతూ, పదకొండేళ్ల క్రితం అప్పటి అధికారులు జర్నలిస్టుల సంక్షేమార్థం వారి ఇళ్ల స్థలాల నిర్మాణానికి చెన్నూరు శివారులోని సర్వే నెం 863లో గల 2ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ప్రతిపాదించగా, నాటి నుండి నేటి వరకు తాము అట్టి స్థలానికి రక్షణ కల్పిస్తూ వస్తున్నామని, కానీ కొద్ది రోజులుగా పట్టణానికి చెందిన పలువురు కీలక నేతలు అట్టి స్థలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర పన్నుతున్నారని, అందులో భాగంగా బుధవారం రోజున అట్టి స్థలాన్ని చదును చేసే ప్రయత్నం చేయగా వారిని అడ్డుకున్నామని అన్నారు. వారు చేస్తున్న ఆగడాలపై స్థానిక తహసీల్దార్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినా వారు స్పందించడం లేదని, ఇప్పటికైనా అట్టి స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి, కబ్జాకు ప్రయత్నం చేస్తున్న అక్రమార్కులపై తగు చర్యలు తీసుకొని జర్నలిస్టుల ఇంటి స్థలాలకు ప్రతిపాదించిన స్థలానికి రక్షణ కల్పించాలని వెంకట్రాజ్ కోరారు.

# లక్ష్యసాధనకు నూతన ఉత్సాహంతో పనిచేయాలి



ప్రజాపక్షం /రెబ్బెన : ఈ ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు ఏరియా లోని కార్మికులు, అధికారులు నూతన ఉత్సాహంతో పని చేసి నప్పుడే లక్ష్యసాధనకు చేరుకుంటామని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ అన్నారు. గురువారం గోలేటి టౌన్షిప్ లోని జిఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియాలో ఇప్పటివరకు 91శాతం ఉత్పత్తి సాధించినట్లు చెప్పారు. రానున్న 90 రోజుల్లో 100శాతం ఉత్పత్తి సాధించేందుకు ఉద్యోగులు ఉత్సాహంగా పనిచేయాలన్నారు. 136 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణి సంస్థను భావితరాలకు అందించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. స్వచ్ఛత లో బెల్లంపల్లి ఏరియా కు ద్వితీయ బహుమతి రావడం అభినందనీయమన్నారు. అనంతరం ఐదుగురు ఉద్యోగులకు ఉద్యోగ ఉన్నతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బయ్య మొగిలి, ఎస్ఓటు జిఎం రాజమల్లు, నరేందర్, పర్సనల్ మేనేజర్ తిరుపతి, అధికారులు మదీనా భాష, శ్రీనివాస్ ప్రశాంత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన శాఖ ఉద్యోగుల జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన శాఖలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కెబిసి నారాయణ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పిఎంహెచ్ బాలికల పాఠశాలలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ ఎన్నికలను రాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్, ప్రధాన కార్యదర్శి వాలు సింహా, కోశాధికారి మడావి జైతూ, ఎన్నికల అధికారి ఎసిఎంఒ ఉద్ధవ్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన జిల్లా కార్యవర్గము ఐదేళ్లపాటు పదవిలో కొనసాగుతారని తెలిపారు. గిరిజన శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు ఉన్నత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని తెలిపారు. గిరిజన శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడుగా రామచందర్, జిల్లా ఉపాధ్యక్షులుగా కోటయ్య, రవి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోచం, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఓంకర్, కైలాష్, జిల్లా ఆఫీస్ కార్యదర్శులుగా మహేష్, వసంత్, జిల్లా ప్రచార కార్యదర్శులుగా ఉపేందర్, చిరంజీవి, కోశాధికారిగా చంద్రమోహన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా రేణుక బాయి, శంకర్ ఎంపికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా జిల్లా ఈసీ సభ్యులు వనిత, సంగీత, శివ ప్రసాద్, రమేష్,తెలంగా రావు, చంద్రయ్య, చంద్రకాంత్, బాపు, చంద్రకాంత్, మౌనిక, రమణ, సీతారాం, వినోద్, వెంకటేష్, సురేందర్, నాందేవ్, లలిత, రాధాభాయి లు ఎంపికయ్యారని వెల్లడించారు.

## తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం అధ్యక్షుడికి సన్మానం



ప్రజాపక్షం/పిట్లం: తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలకేంద్రానికి చెందిన కాముని సుదర్శన్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం బీసీ రాజ్యాధికార సంఘం కామారెడ్డి జిల్లా ఇంచార్జీ కుమ్మరి యాదగిరి ఆధ్వర్యంలో కామునికి సుదర్శన్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు రాజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి శోభాయాత్ర

ప్రజాపక్షం/రామగుండం : రామగుండం పట్టణంలో శ్రీఅయ్యప్పస్వామి శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. మండల దీక్ష అనంతరం అయ్యప్పస్వాములు, భక్తులు ప్రతియేటా ఈ శోభాయాత్రను నిర్వహిస్తారు. శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయానికి చెందిన ప్రత్యేక రథంలో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని నగర వీధుల గుండా ఊరేగించారు. అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, కోలాట బృంద సభ్యులు, మహిళలు భక్తి పాటలతో నృత్యాలు చేశారు. పట్టణమంతా అయ్యప్పస్వామి నామస్మరణలతో మారుమోగింది. గురుస్వామి గోపగాని రాములుగౌడ్, ఆలయ పూజారి కమ్మల చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో భక్తులు అయ్యప్పస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శోభాయాత్రలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. దేవాలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోలహలం శ్రీనివాస్‌రావు, తాటిపెల్లి శివప్రసాద్, కోశాధికారి జాగటి శ్రీకాంత్‌కుమార్, కౌశిక వెంకటరమణ, ఇల్లందుల శ్రీనివాస్, పురెళ్ల పార్థసారథి, లగిశెట్టి రవికుమార్, తూండ్ల శ్రీనివాస్‌పటేల్, రవిప్రసాద్, శ్రీరామపాద క్షేత్ర ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడి తిరుపతిలు పాల్గొన్నారు.

## జనవరి 11 నుండి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : టైలరింగ్,డ్రాయింగ్ వంటి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు ఈ నెల అనగా జనవరి 11 నుండి నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు అనగా టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ లోయర్,హయ్యర్ పరీక్షలు,డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు ఈ నెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. డ్రాయింగ్ లోయర్,హయ్యర్ పరీక్షలు 11,12,,16,17వ తేదీలలో నాలుగు రోజుల పాటు ఉదయం,మధ్యాహ్నం రెండు పూటలు జరుగుతాయి.టైలరింగ్,ఎంబ్రాయిడరీ లోయర్,పరీక్షలు ఈ నెల 11వ తేదీన (ఒక రోజు)ఉదయం,మధ్యాహ్నం రెండు పూటలు నిర్వహించబడతాయి అలాగే టైలరింగ్,ఎంబ్రాయిడరీ హయ్యర్ పరీక్షలు ఈ నెల 12వ తేదీన ఉదయం,మధ్యాహ్నం రెండు పూటలు,16వ తేదీన ఉదయం పూట,రెండు రోజుల పాటు నిర్దేశించబడిన కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఫ్రెండ్స్ హెల్పింగ్ సోసైటీ తరపున డా.జనార్ధన్ పన్నెలకు సన్మానం..

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ఖానాపూర్ లో ఫ్రెండ్స్ హెల్పింగ్ సొసైటీ తరపున ప్రముఖ సైకాలజిస్ట్,జానపద గాయకుడు డా.జనార్ధన్ పన్నెలని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అన్వర్ పాషా మాట్లాడుతూ డా.జనార్ధన్ అమెరికాలో నివసిస్తూ,మన తెలంగాణ నుంచి అమెరికాకు వెళ్తున్న కళాకారులకు తన నివాసంలో బస అందిస్తూ,వారిని ప్రోత్సహిస్తూ,నేను ఉన్నాను,అనే భరోసాతో సహాయానికి ఎప్పుడు ముందుంటారు.తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో జనార్ధన్ ఎనలేని ప్రాత పోషిస్తున్నారు.అలాంటి సేవా మూర్తిని,జానపద గాయకుడిని సన్మానించడం ఫ్రెండ్స్ హెల్పింగ్ సోసైటీకి గౌరవంగా ఉందాన్నారు.

## జాతీయ మాలల ఐక్యవేదిక తరపున వినతి



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమీషన్ ఏకసభ్య కమీషన్ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కలిసి ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ చేయవద్దని జాతీయ మాలల ఐక్యవేదిక తరపున వినతిపత్రం అందజేశామని జిల్లా అధ్యక్షుడు నీలగిరి రాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్గీకరణకు వ్యతిరేకమని, ఎ, బి, సి, డిగా వర్గీకరించటంతో ఎస్సీలందరూ విచ్ఛిన్నమవుతారని దళితులు కలిసి ఉంటే రాజ్యాధికారం సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పులి జైపాల్, గైని మహేందర్, గైని దయసాగర్ పాల్గొన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా మెమోరాండం సమర్పణ



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఆర్మూర్ మునిసిపల్ పట్టణ కేంద్రం లోని పోచమ్మ గైని అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో మాలల తరఫున ఎస్‌సి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మా వంతుగా మేము మాజీ హైకోర్టు న్యాయమూర్తి, ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ అధ్యయన ఏక సభ్య కమిటిచైర్మన్, జస్టిస్ డాక్టర్ షమీం అక్తర్ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి మెమోరాండాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సుక్క నాగరాజు, కార్యదర్శి కొంతం పూర్ణ చందర్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జరిగేలా చూడాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఎస్సీ వర్గీకరణ జరిగేలా చూడాలని మాదిగ దండోరా నాయకులు ఏకసభ్య కమిటీ చైర్మన్ సమీమ్ అక్తర్‌ను గురువారం కలిసి విన్నవించారు. ధర్పల్లి మండలం వాడీ గ్రామానికి చెందిన మాదిగ సంఘం నాయకులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఆయనను కలిసిన వారిలో తెడ్డు బాల్ రాజ్, భాస్కర్, అశోక్, చిన్నయ్య, సాయికుమార్, సురేష్, కృష్ణ, సాయిరాం, సుధీర్, శ్యామ్ ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు



**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండల కేంద్రంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములకు మైనార్టీ నాయకుడు సయ్యద్ రహిమతుల్లా గురువారం నాడు అల్పాహారం బిక్ష ఏర్పాటు చేశారు. 41 రోజుల పాటు నియమ నిబంధనలతో కూడుకున్న స్వామి దీక్ష చేపట్టి అయ్యప్ప సన్నిదానంలో స్వామి సేవలో గడపడం ఎంతో కఠినమైన దీక్ష అని ఆయన కొనియాడారు. అయ్యప్ప మాల, శివమాల, హనుమాన్ మాల చెడును తుడిచిపెట్టేందేరూ మార్గదర్శకంగా ఎంచుకున్న విధానమే దీక్ష అని ఆయన కొనియాడారు. తనకు భగవంతుడు ఇచ్చిన దాంట్లో తోచిన విధంగా స్వాములకు అల్పాహారం అందించి సేవ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దీక్ష స్వాములు జొన్న సంతోష్‌రెడ్డి స్వామి, శేఖర్‌స్వామి, కిరణ్ స్వామి, హన్మంతుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకసభ్య కమీషన్ బహిరంగ విచారణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** షెడ్యూల్డ్ కులాల్లో ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌తో కూడిన ఏకసభ్య కమీషన్ గురువారం జిల్లా కార్యాలయాల సముదాయంలో బహిరంగ విచారణ నిర్వహించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు, షెడ్యూల్డ్ కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారి నుండి వినతులు స్వీకరించి వర్గీకరణపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. మాలలు, మాదిగలు, జంగంలు, చిందులు, బేడ బుడగ జంగములు, బైండ్ల, మంగులతో పాటు వివిధ వర్గాల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ విజ్ఞాపనలు అందజేశారు. బుడగజంగాలు, బైండ్ల, చిందులు తదితరులు తాము కొనసాగుతున్న వృత్తులు బహిర్గతమయ్యేలా సాంప్రదాయ వేషధారణతో తరలివచ్చి కమీషన్‌కు తమ స్థితిగతులను తెలిపారు. సామాజిక, ఆర్థిక వెనుకబాటు కారణంగా విద్య, ఉద్యోగాలు తదితర రంగాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రస్తావిస్తూ పలువురు వర్గీకరణ అవశ్యకతను నొక్కి చెప్పగా వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, వర్గీకరణ పేరుతో ఎస్సీలను విభజించటం సబబు కాదని మరికొందరు కమీషన్‌కు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఏకసభ్య కమీషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంపై అన్ని వర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకుని, క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏకసభ్య కమీషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి అందరి అభిప్రాయాలను సేకరించిన మీదట ప్రభుత్వానికి కమీషన్ సమగ్ర నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. అంతకుముందు ఏకసభ్య కమీషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రేనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డీఎస్‌సీడీఓలు నిర్మల, రజిత తదితరులు స్వాగతం పలికారు. ఏకసభ్య కమీషన్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెంట రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు శ్రీధర్, కలెక్టరేట్ ఎఓ ప్రశాంత్ తదితరులున్నారు.

## ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని ఏకసభ్య కమీషన్ ఛైర్మన్‌కు వినతి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు డల్లా సురేష్ కోరారు. ఈ మేరకు గురువారం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకై నియమించిన ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ ని మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డల్లా సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గం కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు డల్లా సురేష్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ వర్గీకరణ అమలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలలో మాదిగ జనాభా 70శాతం వరకు ఉందని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఏబీసీడీ గ్రూపులుగా విభజించి, విద్యా, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాలలో మాదిగలకు పది శాతం రిజర్వేషన్ వాట కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.బాలయ్య, బోధన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పానుగంటి సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంగేకర్ గంగాధర్, గడ్డం రమేష్, బోధన్ ఎమ్మార్పీఎస్ నాయకులు మేత్రి సాయిలు, సిద్ధాపూర్ బాలు, ఎడపల్లి మండల నాయకులు కర్రొళ్ల గంగాధర్, తాడేం సాయిలు, ఎర్ర శేఖర్, అలికే పోచయ్య, తోకల అబ్బులు, రోడ్డ సంజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎమ్మెల్యేలకు అధికార సంఘాల శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, డి.వేణు, మంథని ఆర్డీవో సురేష్‌లకు గురువారం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపినట్లు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, అంతర్గాం తహసీల్దారు తూము రవీందర్ పటేల్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులను కలిసి పూలు అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. అదేవిధంగా రామగుండం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపినట్లు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసీయేషన్ సంఘం రాష్ట్ర అసోసీయేట్ ప్రసిడెంటు పి.రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు మహేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుమన్, రామగుండం తహసీల్దారు జి.కుమారస్వామిలు తెలిపారు. సంఘం సభ్యులు అనిల్‌రెడ్డి, ఇంతియాజ్, మదన్, సంపత్, శ్రీవాణి, వజాత్‌అలీ, రాజిరెడ్డి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాన్సువాడ కోర్టు ఏజిపిగా పదవి బాధ్యతలు స్వీకరించిన లక్ష్మినారాయణ మూర్తి



**ప్రజాపక్షం/బాన్సువాడ:** బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా లక్ష్మి నారాయణ మూర్తి గురువారం కోర్టు జడ్జి టిఎస్పీ బార్గవి సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రభుత్వ న్యాయవాదిగా నియామకానికి కృషి చేసిన వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు న్యాయవాదులు ఏజిపిగా నియామకమైన లక్ష్మి నారాయణ మూర్తికి శుభాకాంక్షలు తెఇపారు. కార్యక్రమంలో న్యాయవాదులు రమాకాంత్, దత్తాత్రేయ, ఖలీల్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు

## సివిల్ సప్లయి హమాలీల సమ్మెకు మద్దతుగా డిహెచ్‌పిఎస్




**ప్రజాపక్షం/ఆర్మూర్ :** సివిల్ సప్లయి హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మె రెండవ రోజుకు చేరుకున్న సందర్భంగా గురువారం రోజు దళిత హక్కుల పోరాట సమితి ఆర్మూర్ డివిజన్ కమిటి మద్దతుగా ఉంటుందని ఈ సందర్భంగా కార్యదర్శి మాదరి నరేష్, దుర్గం రాజేందర్, రవి, శ్రీను మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని హమాలీలు సమ్మె చేయడం సరైంది కాదని, తక్షణమే పెంచిన రేట్లను అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు అరెపల్లి సాయిలు, మౌలానా, శ్రీను, ఫెరోజ్, శ్రీకాంత్, రహీమ్, పరశురాం, నాదీమ్, జమునా, కిష్టయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** పీఆర్‌టీయు ఉపాధ్యాయ సంఘానికి సంబందించిన 2025 నూతన సంవత్సర మహ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలాల క్యాలెండర్లను పిట్లం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌నగర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారాయణ, తదిదతరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/లక్షెట్టిపెట్:** ప్రజాపక్షం తెలుగు దిన పత్రిక ఎల్లప్పుడు ప్రజల పక్షామే నిలుస్తోందని లక్షెట్టిపేట పట్టణ రెండవ ఎస్ఐ రామయ్య అన్నారు. గురువారం ప్రజాపక్షం తెలుగు దిన పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పోలీస్‌స్టేషన్ లో సిబ్బంది తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రిపోర్టర్ ఓరగంటి సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం లోని ఎమ్మార్వో కార్యాలయం లో ఎమ్మార్వో మోతీరాం, అధికారులు నాయకులు ప్రజాపక్షం పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈఓ కార్యాలయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో తదితర కార్యాలయాల్లో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.



**ప్రజాపక్షం/నేరడిగొండ :** పాత సంవత్సరపు అనుభవాలను నెమరు వెసుకొని కొత్త సంవత్సరంలో అడుగుడిన సందర్భంగా పలు సంఘాల నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమాలు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,చేతుల మీదుగా గురువారం పిఆర్‌టియు టిఎస్,అదిలాబాద్ జిల్లా శ్రీరెడ్డి సంఘం,టెన్ టీవీ,హన్స్ ఇండియా,అదిలాబాద్ ట్రైబల్ జర్నలిస్ట్,సంఘాల క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిమితి నూతన సంవత్సరం 2025 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.గురువారం సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి అధ్వర్యంలో కాలమానిని ఆవిష్కరిస్తున్నట్లుగా చెప్పారు.



**ప్రజాపక్షం/జమ్మికుంట:** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జమ్మికుంట (ఎస్టీవో) శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఎస్‌టివో కార్యాలయంలో సూపరిండెంట్ కుతాడి ప్రభాకర్‌చే 'టాప్రా' నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి, జమ్మికుంట శాఖ అధ్యక్షుడు గరిగ చంద్రయ్య, గౌరవాధ్యక్షుడు శీలం మల్లేశం, హుజురాబాద్ శాఖ ట్రెజరరీ మండల వీరస్వామి, నాయకులు మారెపల్లి మొగిలయ్య, ముక్క ఐలయ్య, మేకమల్ల సుధాకర్, శీలం సారాభద్ర స్వామిలున్నారు.

## వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నేదురి రమేష్



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నేదురి రమేష్ ను జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈరోజు ప్రభుత్వ విప్ శ్రీనివాస్ చేతుల మీదుగా నేదురి రమేష్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, రూరల్ మండల యూత్ అధ్యక్షుడు రోమల ప్రవీణ్, డైరెక్టర్ వస్తాదు కృష్ణ, అచ్చ వినోద్, జాగిరి సురేష్, ఎడపెల్లి విష్ణు, బండి కొండయ్య, మాసం విష్ణు, రొండి సాయి, శేఖర్, గుంటి కొమురయ్య, లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా గురువుకు ఆత్మీయ సన్మానం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ముత్యంపేట గ్రామానికి చెందిన యోగ గురువు చిట్యాల అంబాలయ్యకు గ్రామానికి చెందిన యువకులు శిష్యులు గురువారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు యోగాను అలవర్చుకోవాలని నేతి తరం యువతకు యోగ ఎంతో ఉపయోగపడుతుందని గురువు బాలయ్య సూచించారు. అనంతరం శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శిష్యులు లైసెట్టి శంకర్, గుర్రపు రాజాగౌడ్, సామల విష్ణు, నూనె ఆంజనేయులు, ప్రవీణ్, గుగ్గిల్ల నర్సాగౌడ్, సుద్దాల భూమ, సాయబు, విజయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, సత్తయ్య, రమేష్, బాలయ్య, నర్సయ్య, భూమారెడ్డి, గంగా నర్సయ్య తదితరులు ఉన్నారు.

## సీఎంతో భేటీ అయిన ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బేటీ అయ్యారు. నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా జుక్కల్ నియోజకవర్గంలోని ఆయా అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెళ్ళారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించినట్లు లక్ష్మీ కాంతారావు పేర్కొన్నారు.

## ప్రతీ ఉద్యోగి కంపెనీ భవిష్యత్‌కు మొదటి ప్రాధానం ఇవ్వాలి



**ప్రజాపక్షం/ రామగిరి :** సింగరేణిలో పని చేస్తున్న ప్రతీ ఒక్క ఉద్యోగికి సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు లభిస్తున్నాయని.. మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతున్న సంస్థ భవిష్యతే ప్రతీ ఒక్కరికీ ప్రథమ ప్రాధాన్యం కావాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన 8 గంటల పాటు అంకితభావంతో పనిచేయాలన్నారు. నూతన సంవత్సరం నేపథ్యంలో గురువారం సింగరేణి భవన్ లో ఉద్యోగులందరినీ ఉద్దేశించి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల పనితీరుపై పూర్తిస్థాయిలో మదింపు ఉంటుందని, పనిచేసే వారికి తగిన గుర్తింపు, నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయన్నారు. రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించాలని, ప్రతీ ఒక్కరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో ఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ, జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, జీఎం సోలార్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుడు పోగొట్టుకున్న డబ్బుల బ్యాగును అప్పగించిన ఆర్టీసీ అధికారులు



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ ఆర్టీసీ అధికారులు గొప్ప మనసు చాటుకున్నారు. ప్రయాణికుడు మర్చిపోయిన బ్యాగ్ ను తిరిగి ప్రయాణికుడికి అందజేసిన సంఘటన గురువారం వేములవాడ ఆర్టీసీ బస్టాండ్ లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కామారెడ్డిలో బస్సు ఎక్కిన ఓ ప్రయాణికుడు సిరిసిల్ల బస్టాండ్ వద్దకు బస్సు చేరుకోగానే బస్సులో నుండి దిగి టాయ్ లెట్ వెళ్ళాడు. ఈ క్రమంలో తన బ్యాగును బస్సులోనే మర్చిపోగా బస్సు అప్పటికే వేములవాడకు చేరుకుంది. దీంతో ఆందోళన చెందిన ప్రయాణికుడు విషయాన్ని అక్కడి కంట్రోలర్ కు తెలపగా ఆయన వెంటనే వేములవాడ కంట్రోలర్ ఫోన్ చేసి జరిగిన సంఘటనను తెలిపారు. ఈ క్రమంలో వేములవాడ బస్టాండ్ లో డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ సూపర్వైజర్ సత్యనారాయణ, పి.ఆర్వో శ్రీనివాస్ యాదవ్, ప్యాసింజర్ గైడ్ కొండయ్యలు బస్సులోని బ్యాగ్ ను స్వాధీనం చేసుకొని బ్యాగుతో పాటు అందులోని రూ. 75 వేల నగదును ప్రయాణికుడికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రయాణికుడు మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బందిక తనకు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపాడు.

## ప్రైవేట్ ఆస్పత్రులలో డిప్యూటీ డిఎంహెచ్‌వో తనిఖీ



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను (రిషిక పిల్లల హాస్పిటల్, వనిత స్కిన్ క్లినిక్) డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేయడంతో పాటు ఆసుపత్రిలోని వార్డులను , ఫార్మసీ రూములను పరిశీలించారు. ఆసుపత్రుల్లో అందుతున్న సేవలను ఆరా తీసి పేషెంట్లకు సరైన సౌకర్యాలు కల్పించాలని, ఇబ్బందులకు గురి చేయరాదని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని, అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ధర్మారం పల్లె దవాఖానను తనిఖీ చేసి టిబి నిక్షయ్ శివిర్ కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలన్నారు. సమయపాలన పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఎల్‌హెచ్‌పి డా.విజయ్‌కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, డిస్ట్రిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్ అరుణ, టిబి సూపర్‌వైజర్ దేవేందర్‌రెడ్డి, ల్యాబ్ సూపర్‌వైజర్ కిరణ్, ఏఎన్ఎం కవిత లున్నారు.

## మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో ప్రొఫెసర్లను నియమించాలి



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో ప్రొఫెసర్లను నియమించాలని కోరుతూ వైద్య విద్యార్థులు డిమాండ్ చేశారు. గురువారం బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులు మెడికల్ కళాశాల ముందు ధర్నా చేశారు. అనంతరం మెడికల్ కాలేజీలో నెలకొన్న సమస్యకు, మౌలిక వసతులు కల్పించాలని పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో పూర్తిస్థాయిలో అధ్యాపకులు లేక పోవడంతో తరగతి గదుల్లో ఖాళీగా కూర్చునే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ల్యాబ్ లో అవసరమైన పరికరాలు లేవని, కళాశాల వసతిగృహం సమస్యల నిలయంగా మారిందని వాపోయారు. కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేవని, జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో ప్రాక్టికల్ చేయడానికి వెళితే అక్కడ సైతం విద్యార్థులను పట్టించుకోనే నాథులు లేరని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని రంగాల్లో వెనుకబడ్డ కొమురం భీం జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిగా పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు ఎస్పీ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ కు నూతనంగా సబ్ డివిజన్ అదనపు ఎస్పీగా నియమితులైన రాజేష్ మీనా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి,పూలమొక్కను అందించి నూతనన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు.జిల్లాకు బదిలీపై వచ్చిన సబ్ డివిజన్ అదనపు ఎస్పీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేషనల్ హైవే పనులను అడ్డుకున్న రైతులు



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం లోని ఆదివారం పేట భూములలో నేషనల్ హైవే పనుల ను గురువారం రైతులు అడ్డుకున్నారు. నేషనల్ హైవే పనులు త్వరలో ప్రారంభం అవుతున్న క్రమంలో ట్రెంచ్ కొట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో రామగిరి తహసిల్దార్ బోర్కరి రామచంద్రరావు ఆధ్వర్యంలో ఆర్ ఐలు కే మహేష్, రవిశంకర్ లు రామగిరి పోలీసులు వెళ్లగా రైతులు అడ్డుకున్నారు. తమకు నష్టపరిహారం వచ్చేవరకు పనులు జరగనివ్వమని రైతులు అడ్డుకోవడం జరిగింది.

## పోగొట్టుకున్న ఫోన్ బాధితునికి అందజేసిన ఎస్సై




**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ కు చెందిన బొంపల్లి రమేష్ తన యొక్క మొబైల్ ఫోన్ ను కమాన్పూర్ లో ఎక్కడో పోగొట్టుకోగా అట్టి విషయాన్ని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో లో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్( CEIR )పోర్టల్లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి బాధితునికి గురువారం కమాన్పూర్ ఎస్సై ప్రసాద్ అందజేశారు. పోయిన తన 12500/ రూపాయల విలువగల Oppo A17 సెల్ఫోన్ను గుర్తించి అప్పగించినందుకు బాధితుడు పోలీసు లకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశంని ప్రజలు అందరు సద్వినియోగంచేసుకోగలరని సూచించారు.

## అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ప్రభుత్వ విప్...



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని చిన్న కోల్వాయి గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాలలను , అంగన్‌వాడీ కేంద్రాన్ని పట్టభద్రుల ఎంఎల్‌సి తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాఠశాలకి సంబంధించిన మౌళిక సదుపాయాలు అందిస్తామని, అన్ని రకాలుగా ఆదుకుంటామని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, సింగిల్ విండో చైర్మన్ పోలుసాని నవీన్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖఅధ్యక్షులు చెరుపూరి సుభాష్, నాయకులు రంగు లక్ష్మ ణ్, వేముల రాజు, జిల్లా పెల్లి రవి, చంచు అభిలాష్, కోరుట్ల శ్రీనివాస్ బొల్లారం పొషయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీల సమ్మె

### పెంచిన రెట్లు చెల్లించాలని డిమాండ్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి సివిల్ సప్లై గోదాంలో పని చేస్తున్న హమాలీ కార్మికులు బుధవారం సమ్మె బాట పట్టారు. 2024 అక్టోబర్ నెలలో అధికారులతో జరిగిన చర్చల్లో హమాలీ రేట్లు పెంచడానికి అంగీకారం కుదిరినా 3 నెలలుగా పెంచిన రేట్లు చెల్లించడం లేదని హమాలీ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ యూనియన్ పెద్దపల్లి అధ్యక్ష, కార్యదర్శులు కడారి తిరుపతి, కడారి నరేష్ తెలిపారు. పెంచిన రేట్లను చెల్లించాలని అనేక సార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో సమ్మె నోటీసు అందజేసి ఆందోళన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం పెంచిన హమాలీ రేట్లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గోదాం ముందు గురువారం భైఠాయించి నిరసన దీక్ష చేశారు. దీక్షను ఏఐటియుసి నాయకులు కడారి సునీల్, పూసాల రమేష్ ప్రారంభించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ ఉపాధ్యక్షుడు బూత్కూరి పోషమల్లు, నాయకులు ధర్ని సతీష్, బెల్లపు శ్రీనివాస్, పెసరి లింగయ్య, నర్ర సతీష్, తదితరులు పాల్గొన్నారు.